http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 24 జూలై 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## బీసీ రిజర్వేషన్లపై భాజపాది

# ద్వంద్వ వైఖరి



- మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు
- దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి
- అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినం
- బిల్లు ఆమోదానికి కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నాం
- "భాజపా నాయకత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది
- ఆ పార్టీ నేతలు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి.. ఇప్పుడు మరో మాట మాట్లాడుతున్నారు

దిల్లీ

కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు చెప్పారు. బిల్లు ఆమోదానికి కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణలో సెప్టెంబర్‌లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని సీఎం గుర్తుచేశారు. కేంద్రం త్వరగా రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. "భాజపా నాయకత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. ఆ పార్టీ నేతలు 42 శాతం రిజర్వేషన్ల - మిగతా3లో



### కోటి మంది మహిళలను

## కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- మంత్రి కోమటిరెడ్డి
- ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి..దాని విలువ 6680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు.
- ఆర్టీసీ లో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసింది.
- ఆర్టీసీలో ఎవరు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు
- గతంలో ఆర్టీసీ నిర్వీర్యం అయి ప్రైవేట్ పరం అవుతుంది

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ లో మహా లక్ష్మి సంబరాలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. - మిగతా3లో



## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ

- సమాధానం ఇవ్వనున్న రాజ్‌నాథ్ సింగ్
- లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం
- అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ



## ట్రంప్ 25 సార్లు అన్నారు

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ
- "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..?
- ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి..
- అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు

## పార్టీ బలోపేతానికి

# పాటుపడాలి



- మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి బిజెపిలో పెద్దఎత్తున చేరికలు
- కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపు

హైదరాబాద్

;మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందినా నాయకులు బిజెపిలో పెద్దఎత్తున చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పాటుపడాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది. యూపీఏ హయాంలో యూరియా కోసం రైతులు బారులు తీరిన క్యూలైన్లలో గొడవలు జరిగి, లాఠీచార్జీలు - మిగతా3లో

### జూలై 25న లింగంపేట ఆత్మగౌరవ గర్జన..

## హాజరుకానున్న కేటీఆర్



హైదరాబాద్

అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు, మాజీ ఎంపీపీ ముదాం సాయిలుపై పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా కామారెడ్డి జిల్లా లింగంపేటలో జూలై 25వ తేదీన ఆత్మగౌరవ గర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీనికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో దళిత మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముదాం సాయిలును పోలీసులు అవమానించారు. నిరసన తెలుపుతున్న సాయిలును దౌర్జన్యంగా ఈడ్చుకెళ్లి పోలీసులు వాహనం ఎక్కించారు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దళిత నాయకుడిపై దౌర్జన్యాన్ని అప్పట్లో అందరూ ఖండించారు. కాగా, తాజాగా సాయిలుకు మద్దతుగా లింగంపేటలో ఆత్మగౌరవ గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సాయిలును సత్కరించారు.



## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?

- తమిళ అనుభవాన్ని చెప్పిన గవర్నర్
- 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?
- అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది'



## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది.
- ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు
- జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్

# కమలంలో కల్లోలమేనా?



- భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం
- రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారు
- కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మోహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి

## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది. ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు. జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. కాగా ఈ ప్రక్రియకు సంబంధించిన ఇప్పటికే పలు కీలక కార్యాచరణలు ప్రారంభమైనట్లు కమిషన్ వెల్లడించింది. లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసినట్లు తెలిపింది. అలాగే రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌లను కూడా ఖరారు చేశారని సమాచారం. త్వరలోనే ఉపరాష్ట్రపతి ఎ?న్నికలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పీ. పవన్ తెలిపారు.


## గాజాలో పెరుగుతున్న ఆకలి చావులు..

### 48 గంటల్లో 20 మంది మృతి



ఇజ్రాయెల్ బలగాల దిగ్బంధనంలో విలవిల్లాడుతున్న గాజా ప్రాంతంలో ఆకలి చావుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గడచిన 48 గంటల్లో ఈ ప్రాంతంలో 20 మంది ఆకలితో మరణించారని హమాస్ మంగళవారం ప్రకటించింది. ఇది దిగ్భ్రాంతికర పరిణామమని పాలస్తీనాలో హమాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్యశాఖ డైరెక్టర్ మునీర్ అల్ బరష్ అన్నారు. గాజాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి మొత్తం 88 మంది ఆకలి చావులకు గురయ్యారనీ, వారిలో 20 మంది గత రెండు రోజుల్లోనే మృతిచెందడం విషమిస్తున్న పరిస్థితికి అద్దంపడుతోందని బరష్ ఆవేదన వ్యక్తంచేశారు. కాగా గాజాలో ఇప్పటివరకు తీవ్ర పోరాటానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లోకి ఇజ్రాయెల్ బలగాలు చొచ్చుకుపోతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం యథేచ్ఛగా మారణహోమం కొనసాగిస్తోంది.

# 2498(ఏ) కేసుల్లో హడావుడి అరెస్ట్‌లు వద్దు




వరకట్న వేధింపుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు తాజాగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ 498 (ఏ) కేసు దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా 2022లో అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను సమర్థించింది. వరకట్న వేధింపుల కేసుల్లో భర్త లేదా అతడి కుటుంబ సభ్యులను తొందరపడి అరెస్ట్ చేయరాదని స్పష్టం చేసింది. దేశంలో ఇటీవలి కాలంలో వరకట్న వేధింపుల కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. చిన్న చిన్న కారణాలతో విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కడం ఒకటైతే.. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భర్త, అత్తమామలు, ఇతర బంధువులపై 498 (ఏ) కేసులు వేయడమూ మనం చూస్తున్నాం. కొన్ని సందర్భాల్లో ఇవి తప్పుడు కేసులని న్యాయస్థానాల్లో తేలడం, పిటిషనర్లకు హెచ్చరికలు, జరిమానాలు విధించడమూ వినే ఉంటాం. దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం 498 (ఏ) దుర్వినియోగమవుతోందని, అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలు సందర్భాల్లో వ్యాఖ్యానించింది కూడా.

ఈ నేపథ్యంలో మంగళవారం చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ ఎ.జి.మసీహలతో కూడిన బెంచ్ కొన్ని కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. వాటి ప్రకారం..

ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత కనీసం రెండు నెలలపాటు ఎలాంటి అరెస్ట్‌లు చేయకూడదు. ఈ సమయం వివాద పరిష్కారానికి అవకాశం కల్పిస్తుంది. ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత ఫిర్యాదులను ముందుగా ప్రతి జిల్లాలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలకు రిఫర్ చేయాలి. ఈ కమిటీలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, న్యాయ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ అధికారులు లేదా వారి సహచరులు ఉండాలి. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ సభ్యులను సాక్షులుగా న్యాయస్థానాలు పిలవకూడదు. వివాద పరిష్కారానికి ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలో జరిగే చర్చల్లో ఇరు పక్షాల వారు కనీసం నలుగురు బంధువులు (పెద్దవాళ్లు)లను భాగస్వాములుగా చేయాలి. ఆ తరువాత ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ తదుపరి చర్యల కోసం పోలీసులు, మేజిస్ట్రేట్లకు వివరణాత్మకమైన నివేదిక సమర్పించాలి. (ఇదంతా రెండు నెలల్లోపు పూర్తి కావాలి) ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ చర్చలు జరుగుతున్న సమయంలో పోలీసులు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడరాదు. అయితే సాధారణ విచారణను మాత్రం పోలీసులు కొనసాగించవచ్చు. కమిటీ సభ్యులకు, విచారణ అధికారులకు ప్రత్యేకమైన శిక్షణ కల్పించాలి. వివాదం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలోనే సమసిపోతే జిల్లా జడ్జీలు క్రిమినల్ కేసులను మూసివేయవచ్చు.


**దుర్వినియోగం తగ్గుతుందా?**

498(ఏ) దుర్వినియోగం తగ్గేందుకు ఈ కొత్త మార్గదర్శకాలు ఉపయోగపడతాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. చాలా సందర్భాల్లో ఏమాత్రం సంబంధం లేని కుటుంబ సభ్యులు తగిన పద్ధతి లేకుండానే అనవసరమైన వేధింపులకు గురవుతూంటారని, అలాంటి వాటిని ఈ మార్గదర్శకాల అమలుతో అరికట్టవచ్చునని వారు వివరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. సుప్రీంకోర్టు తాజా నిర్ణయానికి దారి తీసిన కేసులో భర్తతోపాటు అతడి తండ్రిని కూడా సుమారు వంద రోజులపాటు జైలు నిర్బంధం అనుభవించాల్సి వచ్చింది. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భార్య వేసిన కేసులో హత్యాయత్నం, మానభంగం వంటి ఆరోపణలూ చేయడంతో ఆ పరిస్థితి ఏర్పడింది.

# జస్టిస్ వర్మ కోసం టాప్ లాయర్లు..

# విచారణకు సీజేఐ దూరం





జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల ఆరోపణల వ్యవహారంలో శరవేగంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు పార్లమెంట్‌లో ఆయన్ని అభిశంసించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు.. సుప్రీం కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌పై ఇవాళ కీలక పరిణామం చోటుచేసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మ పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం వైదొలిగారు. ఈ పిటిషన్‌ను విచారించేందుకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయిస్తామని తెలిపారాయన. "బహుశా ఈ పిటిషన్‌ను నేను విచారణ చేయలేనుకుంటా. ఎందుకంటే.. జస్టిస్ సంజీవ్ ఖన్నా(మాజీ సీజేఐ) నేతృత్వంలో జరిగిన విచారణలో నేను భాగమయ్యాను. కాబట్టి దీన్ని వేరొక బెంచ్‌కు బదిలీ చేస్తా" అని పిటిషన్ తరఫు న్యాయవాది కపిల్ సిబాల్‌కు సీజేఐ స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీన ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించి.. కాలిన స్థితిలో నోట్ల కట్టలు కనిపించాయి. 'న్యాయవ్యవస్థలో అవినీతి..' అంటూ ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. ఆయన్ని హుటాహుటిన అలహాబాద్ హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అదే సమయంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ముగ్గురు జడ్జిల కమిటీని ఏర్పాటు చేయించింది. ఆ కమిటీ తన నివేదికను అప్పటి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించగా.. ఆయన దానిని లేఖ రూపంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పంపారు. ఆ నివేదిక ప్రకారం.. జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడ్డారని, స్వచ్ఛందంగా రాజీనామాకు ఆయన అంగీకరించలేదని, కాబట్టి ఆయన్ని తొలగించాలని ఇన్-హౌజ్ కమిటీ సిఫార్సు చేసింది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని సుప్రీం కోర్టులో జడ్జి యశ్వంత్ వర్మ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఇవాళ(బుధవారం) ఆయన తరఫు లాయర్ కపిల్ సిబాల్ సీజేఐ బెంచ్‌ను కోరారు. జస్టిస్ వర్మ తరఫున కపిల్ సిబాల్‌తో పాటు ముకుల్ రోహత్గి, రాకేష్ ద్వివేది, సిద్ధార్థ్ లూథ్రాలాంటి టాప్ లాయర్లు వాదనలు వినిపిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే ఆయనపై అభిశంసనకు చర్యలు నడుస్తున్నాయి. ఇలాంటి అభిశంసన తీర్మానం కోసం లోక్‌సభలో కనీసం 100 మంది, రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు అభిశంసన నోటీసుపై సంతకం చేయాలి. అయితే జస్టిస్ వర్మ కేసులో ఇప్పటికే 145 మంది లోక్‌సభ సభ్యులు, 63 మంది రాజ్యసభ సభ్యులు ఇప్పటికే అభిశంసన నోటీసుపై సంతకం చేశారు. జడ్జి తొలగింపు కోసం భారత రాజ్యాంగంలోని 124, 217, 218 ఆర్టికల్స్ ప్రకారం నోటీసు దాఖలైంది. అయితే.. ఎంపీలు ఇచ్చిన అభిశంసన నోటీసును స్వీకరించిన కొన్ని గంటలకే రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి అయిన జగ్దీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

**నెక్ట్స్ ఏంటంటే..**

లోక్‌సభ స్పీకర్ , రాజ్యసభ ఛైర్మన్ సంయుక్తంగా ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఒకరు, ఓ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఓ ప్రఖ్యాత న్యాయవేత్త ఉంటారు. ఈ కమిటీకి నివేదిక సమర్పించడానికి మూడు నెలల గడువు ఇస్తారు. అయితే ఈ కమిటీ ముందు తన వాదనలు వినిపించేందుకు జస్టిస్ యశ్వంత్ వర్మకు అవకాశం(మూడుసార్లు) ఉంటుంది. గతంలో త్రిజడ్జి కమిటీ సమర్పించిన నివేదికతో పాటు జస్టిస్ వర్మ వాదనలు, సాక్ష్యాలను పరిశీలించాకే స్పెషల్ కమిటీ ఒక నివేదికను సమర్పిస్తుంది. ఈపై ఇరు సభల్లో ఆ నివేదికపై చర్చ జరిగాక.. అభిశంసన తీర్మానాన్నిప్రవేశపెడతారు. దానిని 2/3 మెజారిటీతో సభ్యులు ఆమోదించాక రాష్ట్రపతికి పంపిస్తారు. అప్పుడు ఆయన తొలగింపుపై రాష్ట్రపతి సంతకం చేసి ఉత్తర్వులు జారీ చేస్తారు. అయితే ప్రస్తుతం పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో ఆయన పిటిషన్ సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆగష్టు 21వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్నాయి. ఈ తరుణంలో ఆయన్ని తొలగించడం ఈ సెషన్‌లో సాధ్యం కాకపోవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్-పాక్ వివాదంపై పాతపాటే ఎత్తుకున్న అమెరికా.. దీటుగా జవాబిచ్చిన భారత్



భారత్-పాక్ విషయంలో అగ్రరాజ్యం అమెరికా మళ్లీ పాతపాటే ఎత్తుకుంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా పాత్ర కీలకమని పేర్కొంది. అంతర్జాతీయ శాంతి, భద్రతల అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో జరిగిన ఉన్నత స్థాయి చర్చలో అమెరికా రాయబారి డోరతీ షియా ఈ మేరకు వ్యాఖ్యానించారు. గత మూడు నెలల్లో ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా వివాదాలకు మధ్యవర్తిత్వం వహించడం, శాంతియుత పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంలో అమెరికా నిబద్ధతతో ఉంది. ఇటీవలే భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన కీలక పాత్ర పోషించింది' అని యూఎన్ భద్రతా మండలి బహిరంగ చర్చలో వ్యాఖ్యానించారు. అమె రికా వాదనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు ఐరాస భద్రతా మండలిలో భారత శాశ్వత రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం అనేది కేవలం భారత్, పాకిస్థాన్ మధ్య నేరుగా జరిగిన సైనిక చర్చల ఫలితమేనని స్పష్టం చేశారు. పాక్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ వివాదంలో ఎవరి ప్రమేయం లేదని.. ఇదే విషయాన్ని అమెరికాకు కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పినట్లు భారత రాయబారి గుర్తు చేశారు.

## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ..




లోక్‌సభలో ఈ నెల 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం.. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం కేటాయించారు. ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో చర్చ జరగనుంది. చర్చ ముగిసిన తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చపై సమాధానం ఇవ్వనున్నారు. అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే రాజ్యసభలో 9 గంటలపాటు చర్చ జరగనుంది. జూలై 29 నుంచి చర్చ చేపట్టనున్నారు. రాజ్యసభలో కూడా చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. మహిళలు, చిన్నారులను వదిలేసి పురుష పర్యాటకులే లక్ష్యంగా కాల్చిచంపారు. కొన్ని నిమిషాల వ్యవధిలో మొత్తం 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో ఒకరు నేపాల్ జాతీయుడు కాగా, మిగతా వాళ్లంతా భారతీయులు. అయితే ఈ దాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది.

## ట్రంప్ 25 సార్లు అన్నారు



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారని దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు. అయినా, అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి.. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మరో సారి ట్రంప్ నోట అదే మాట..**

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధవిమానాలు కూలిపోయినట్టు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?'



**ముంబై:** మహారాష్ట్రలో కొనసాగుతున్న భాషా వివాదంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?.. అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది' అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో తాను ఉన్న సమయంలో ఇలాంటి భాషా వివాదాన్ని చూశానని తెలిపారు. ఒకరోజు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తాను కారులో ప్రయాణిస్తుండగా, రోడ్డు పక్కన ఒక వ్యక్తిపై పలువురు దాడి చేయడాన్ని తాను చూశానన్నారు. తరువాత తాను జోక్యం చేసుకుని, ఆరా తీయగా, బాధితుడు ఉత్తర భారతదేశానికి చెందిన లారీ డ్రైవర్ అని తెలిసిందన్నారు. అతను హిందీలో మాత్రమే మాట్లాడగలడని, అయితే దాడి చేసిన వారు అతనిని తమిళంలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారని తెలుసుకున్నానన్నారు. భాషపై ద్వేషాన్ని వ్యాప్తి చేయడం ప్రమాదకరమని గవర్నర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజలను విభజించడమే కాకుండా ఇతరులు రాష్ట్రానికి రాకుండా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కొత్త పరిశ్రమలు ఇక్కడికి రావని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవాలని, భాష ఎప్పుడూ హింస లేదా వివక్షకు కారణం కాకూడదని గవర్నర్ పేర్కొన్నారు. మనం మాతృభాషను చూసి గర్వపడుతూనే ఇతర బాషలను కూడా నేర్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గవర్నర్ వ్యాఖ్యలను సమర్థించిన మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ మాట్లాడుతూ 'మరాఠీ మన మాతృభాష. అది మనకు గర్వకారణం. అయితే ఎవరైనా మరాఠీలో మాట్లాడాలని బలవంతం చేయడం లేదా వారిపై దాడి చేయడం సరైనది కాదు. మనం కూడా మహారాష్ట్రను దాటి ఎప్పుడైనా బయటకు వెళతాం. అక్కడ ఎవరైనా తమిళం లేదా బెంగాలీలో మాట్లాడాలని డిమాండ్ చేస్తే మనం ఏం చేయగలం? అని ?ప్రశ్నించారు. అన్ని భాషలను గౌరవించాలని గిరీష్ మహాజన్ అన్నారు.

## దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం..

### నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్



అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్‌కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెపుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

# లబ్ధిదారులకు సహకరించాలి



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా: జూలై23** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి పెద్దపల్లి జిల్లాలో 9427ఇండ్లు ప్రభుత్వము మంజూరి చేసినది. అందులో 6018ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరి ఉత్తర్వులు జారీ చేయబడి, 3747 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నవి, ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయుటకు క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సంబందిత అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. లబ్దిదారులకు జిల్లాలోని వనరులను ఉపయోగించి ఆర్ధిక భారం తగ్గించుటకు ఇటుక, ఇసుక, మేస్త్రీల చార్జీలను ఈక్రింది విధముగా నిర్ణయించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు రాయితీపై ఇటుక సరఫరా చేయుట ఇందిరమ్మ ఇండ్లకు మట్టి ఇటుక సరఫరా చేయుటకు ప్రభుత్వము పేదవారికి ఇండ్లు కల్పించాలనే ఉద్దేశ్యముతో ఇట్టి పథకంలో ఇటుకబట్టీల భాగస్వామ్యము ఉండాలని జిల్లాలోని ఇటుకబట్టీల యాజమాన్యములను తెలుపగా ఇటుకబట్టీల యాజమాన్యము మట్టి ఇటుక (ఎర్రనిది) ఒక్కంటికి రూ.5.50 పైసలకు ఇచ్చుటకు అంగీకరించినారు. ఇందుకుగాను ఒక్కొక్క ఇంటికి 12,000 వేల ఇటుక అవసరమవుతుంది. అందుకుగాను మొదట రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి జిల్లాలోని ఇటుక బట్టిలకు సంబందిత మండలాలకు అనుసంధానిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తారు.సంబందిత పంచాయతీ కార్యదర్శి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతకము కలిగి లబ్దిదారుని ఐడి, ఇటుక బట్టి యజమాని వివరములతో కూడిన రాయితీపై ఇచ్చు ఇటుక కూపను" ను అనుబందం-నమూనాలో పంచాయతీ కార్యదర్శి లబ్దిదారునికి అందజేస్తారు.లబ్దిదారుడు ఆర్ డి ఓ కేటాయించిన ఇటుకబట్టీకి వెళ్ళి 12,000 ఇటుకలకు నిర్ణయించబడిన రుసుము 5.50 వంతున ఒకేసారి ఇటుకబట్టి యజమానికి చెల్లించి ఇటుకను తీసుకువెళ్లారు. లబ్దిదారుడు తీసుకువెళ్లిన ఇటుక కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు మాత్రమే ఉపయోగించాలి. ఇతర వాటికి ఉపయోగించినచో చట్టపరమైన చర్యలు అన్నారు.

**మేస్త్రీ సెట్రింగ్ చార్జీలు:**

ఇండ్ల నిర్మాణమునకు నిర్ణీత చార్జీ కంటే మేస్త్రీ చార్జీలు అధిక మొత్తములో తీసుకుంటు న్నారని ఇందువల్ల ఇండ్ల నిర్మా ణం జాప్యము జరుతున్నదని అన్నారు. ఇందుకుగాను జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు మేస్త్రీ సెట్రింగ్ చార్జీలు ఈ విధముగా నిర్ణయించారు.

400 స్క్వేర్ ఫీట్స్ 1,55,000/-

600 స్క్వేర్ ఫీట్స్ 2,20,000/-

అధికముగా వసూలు చేసిన మేస్త్రీలపై ఫిర్యాదులు వచ్చి నచో వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

**ఇసుక: -**

ఇందిరమ్మ ఇండ్లకు గాను ఇసుక ఉచితముగా నిర్దేశము క్రమము ఇచ్చుటకుగాను జిల్లా స్థాయి ఇసుక సమీక్షా సమా వేశములో కూలీ రవాణా చార్జీలను విధముగా నిర్ణయించిన ( ఒక్క ట్రాక్టర్)

| | |
|---|---|
| 1పెద్దపల్లి | 1200 |
| 2సుల్తానాబాద్ | 900 |
| 3జూలపల్లి | 1500 |
| ఓదెల | 1000 |
| శ్రీరాంపూర్ | 1000 |
| పాలకుర్తి | 2200 |
| అంతర్గాం | 1000 |
| రామగుండం | 2300 |
| మంథని | 1400 |
| ధర్మారం | 2200 |
| కమాన్ పూర్ | 2100 |
| రామగిరి | 2100 |

రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్, హౌసింగ్, పెద్దపల్లి వాట్సాప్" గ్రూపును ఏర్పరచి నిత్యం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షిస్తూ ఏమైనా సమస్యలు పరిష్కరించవలెను. ఇందిరమ్మ ఇండ్లు పథకమునకు సంబంధించి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), పెద్దపల్లి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చోట ప్రత్యక్షముగా పర్యవేక్షిస్తూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములు త్వరితగతిన పూర్తి అగుటకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆదేశాలు పాటించుటలో నిర్లక్ష్యం వహించిన వారిపై సెక్షన్ 223, భారత న్యాయ సంహిత క్రింద చర్యలు హెచ్చరించారు.

# పార్టీ బలోపేతానికి పాటుపడాలి

-మొదటిపేజీ తరువాయి

జరిగిన అనేక ఘటనలు చూశాం.దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా, ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోంది.అయినా ఇటీవల బిజెపిని బద్నాం చేయడానికి కొన్ని శక్తులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయి.రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన యూరియా 9.5 లక్షల మెట్రిక్ టన్నులు. కేంద్రం సరఫరా చేసిన యూరియా: 12.02 లక్షల మెట్రిక్ టన్నులు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల టన్నుల అదనపు సరఫరా.అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే. కేంద్రం పంపిన ఎరువులను రాష్ట్రంలోని కొంతమంది బ్లాక్ మార్కెట్‌కి మళ్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే. కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్, ఎరువుల డీలర్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, సరఫరా వ్యవస్థపై రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం.. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనం.యూరియా బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. తెలంగాణ రాష్ట్రానికి ఎంత మేర అవసరమో అంత మేర యూరియా ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాల ప్రచారంతో రైతుల్లో



అపోహలు సృష్టిస్తోంది.మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ వంటి ప్రాంతం కాటన్ సీడ్ బౌల్‌గా పేరుగాంచింది. అలాంటి ప్రాంతాల్లో కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫెర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారు.పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు.. వార్డు మెంబర్ స్థాయి నుంచి జడ్పీటీసీ స్థాయివరకు సిద్ధంగా ఉండాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి డిమాండ్ చేస్తోంది. అయినా దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని బిజెపిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు.బిజెపిపై తప్పుడు ప్రచారం చేయడమే కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.రాష్ట్రంలో బిజెపి కి మంచి వాతావరణం ఉంది. కాబట్టి నాయకులు, కార్యకర్తలు మధ్య ఎలాంటి మనస్పర్థలు లేకుండా కలిసిమెలిసి పని చేసి బిజెపిని గెలిపించాలి.బిజెపి మనకు తల్లిలాంటి పార్టీ. అలాంటి పార్టీకి ఎవరూ కూడా ద్రోహం చేయరాదు.మహబూబ్ నగర్ ఎంపీ స్థానంతో పాటు మున్సిపాలిటీలు, నారాయణపేట మున్సిపాలిటీ, మక్తల్ చైర్మన్ స్థాయిలలో బిజెపి విజయాలు సాధించింది.రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రంలో మరింత బలమైన వాతావరణం ఉంది. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతోంది.గతంలో నేను ఎమ్మెల్సీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలందించాను. ఆ సమయంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజలు నాపై విశేష ఆదరణ చూపారు.రేపు (జూలై 24) మహబూబ్ నగర్ జిల్లాలో నా పర్యటనలో భాగంగా బిజెపి శ్రేణులంతా ఐక్యతను ప్రదర్శించి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచాలి.కొత్తవారు, పాతవారు అనే భేదం లేకుండా నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా పని చేసి బిజెపి ని అధికారంలోకి తీసుకురావడంలో కృషి చేయాలి.

# ఇంటినెంబర్లతో రిజిస్ట్రేషన్స్

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో ఆస్తుల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించింది. అక్రమ రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి, పారదర్శకతను పెంచడానికి ఇంటి కొలతలు, విస్తీర్ణం, ఎన్వోసీ వంటి నిబంధనలు తప్పనిసరి చేశారు. ఈ నిర్ణయంతో గ్రామాల్లో క్రయవిక్రయదారులకు ఊరట లభించింది. అయితే, పురపాలికలు, నగరపాలికల్లో, ముఖ్యంగా కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండితో పాటు కొత్తపల్లి, రేకుర్తిలోని 200 సర్వే నంబర్లలో ఇంకా రిజిస్ట్రేషన్లపై స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తర్వులు ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతోపాటు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లకు చేరాయి. ఇళ్ల క్రయవిక్రయాలు జరిపే క్రమంలో రిజిస్ట్రేషన్ల సమయంలో విధిగా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విక్రయించే ఇంటిని పరిశీలించి, ఇంటి విస్తీర్ణం కొలతలు, నాలుగు వైపులా ఉన్న వారి వివరాలు, స్లాబ్ ఏరియాతోపాటు సంబంధిత డాక్యుమెంట్లతో కూడిన ఎన్వోసీ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ చర్యలు అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేసి, పారదర్శకతను పెంచేందుకు ఉద్దేశించినవి అన్నారు.కాగా, గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిన అధికారులు, పురపాలికలు, నగరపాలికల్లో మాత్రం ఇంకా ఎలాంటి నిర్ణయం

జమ్మికుంట, చొప్పదండి పురపాలికల్లోని ఇళ్ల క్రయవిక్రయా లకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తపల్లి, రేకుర్తిలోని దాదాపు 200 సర్వే నంబర్లలో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికీ నిషేధంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆస్తులను క్రయవిక్రయాలు చేసుకోలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.



గ్రామాల్లో తీసుకున్న సానుకూల నిర్ణయం పురపాలికలు, నగరపాలి కలకు కూడా వర్తింపజేయాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు అటవీ శాఖ అనుమతులు లభించకపోవడంతో ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సారంగాపూర్, రాయికల్ మండలాల్లో అత్యధిక అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అడవుల మధ్య నుంచే గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టినా, అటవీ ప్రాంతంలో అనుమతులు లేకపోవడంతో పనులు నిలిపివేశారు. కొంతకాలంగా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపుతున్నప్పటికీ, ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడం లేదు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు త్వరగా అనుమతులు మంజూరు చేసి, నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

## బీసీ రిజర్వేషన్లపై భాజపాది ద్వంద్వ వైఖరి

-మొదటిపేజీ తరువాయి

బిల్లుకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి.. ఇప్పుడు మరో మాట మాట్లాడుతున్నారు. ముస్లింల శాతాన్ని తీసివేయాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అంటున్నారు. భాజపా పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా? యూపీ, గుజరాత్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లను ఎందుకు తొలగించడం లేదు? ఆయా రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాకే భాజపా నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి.

**మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు**

కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం.

**దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి**

10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోంది? ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నా. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోంది. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి"అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఆర్టీసీ ఎండీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజున అసెంబ్లీ ఆవరణలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి..దాని విలువ 6680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఆర్టీసీ లో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసింది. వారి చేత పెట్రోల్ బంకులు పెట్టించడం జరిగింది. ఆర్టీసీలో ఎవరు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. గతంలో ఆర్టీసీ నిర్వీర్యం అయి ప్రైవేట్ పరం అవుతుందని అన్నారు..కానీ లాభాల్లోకి వచ్చేలా చేశాం. హ్యామ్ విధానంలో ప్రతి గ్రామం నుండి మండలానికి మండల నుండి జిల్లా కేంద్రానికి కొత్త డబుల్ రోడ్లు వచ్చే నెలలోనే ప్రారంభిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న మా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు.

## తెలంగాణకు భారీగా రైల్వే ప్రాజెక్టులు



**వరంగల్ :** ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు రవాణా రంగం కీలకం. అందులో రైల్వే కనెక్టివిటీ ఎంతో ప్రాముఖ్యమైన రవాణా సౌకర్యం. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా ముందుగు సాగుతోందనే చెప్పాలి. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. అయితే, నిధుల కేటాయింపు సరిగా జరగడం లేదని, నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న రైల్వే లైన్లు, త్వరలో పూర్తి కానున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి, సామర్థ్యం పెంచుతూ తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రవాణా రంగ చిత్రపటాన్ని మార్చే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక రైల్వే కోచ్‌ల తయారీ కర్మాగారం తెలంగాణలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కర్మాగారాన్ని ఇటీవల సందర్శించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మెగా అత్యాధునిక కర్మాగారంగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన సివిల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి పూర్తవుతాయని, ఉత్పత్తి 2026లో ప్రారంభమవుతుందని చెప్పారు. ఇందులో వందే భారత్ రైలు కోచ్‌లు, రైలు ఇంజన్లు, సరకు రవాణా వ్యాగన్లు ఉత్పత్తి చేస్తారు. భవిష్యత్తులో మెట్రో రైల్ కోచ్‌లు కూడా తయారు చేయవచ్చని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రానున్న రోజుల్లో కాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం స్థానిక యువతకు ఉపాధి కేంద్రంగా మారవచ్చు.భారతీయ రైల్వే వ్యవస్థలో వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ఓ విప్లవాత్మక మార్పుగా అభివర్ణించవచ్చు. ప్రయాణికుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ప్యాసెంజర్స్ చాలా ఇష్టపడుతున్నారు. వారి డిమాండ్ మేరకు రైల్వే శాఖ వందే భారత్ రైళ్ల సామర్థ్యాన్ని పెంచడానికి నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు 16 బోగీలతో నడిచేది. దీన్ని ఇప్పుడు 20 బోగీలకు పెంచారు. కాచిగూడ - యశ్వంత్‌పూర్ (బెంగళూరు) వందే భారత్ రైలు 8 కోచ్‌లతో ప్రయాణించేది. దీన్ని ఇప్పుడు 16 కోచ్‌లకు పెంచారు. దీంతో పాటు, సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును ఏలూరు, సామర్లకోటలో స్టాపేజీలను మరో ఆరు నెలలపాటు పొడిగించే నిర్ణయం రైల్వే శాఖ తీసుకుంది. దీంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇది ఎంతో ప్రయోజనకారి అవుతోంది. ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన డిమాండ్లు, ఈ స్టేషన్లలో గణనీయంగా పెరిగిన టికెట్ల ఆదాయం కారణంగా రైల్వే శాఖ ఈ రెండు స్టేషన్లలో అదనపు స్టాపేజీలను ఆరు నెలలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీని వల్ల ఏలూరు, సామర్లకోట నుంచి హైదరాబాద్ లేదా విశాఖపట్నం వెళ్లాలనుకునే ప్రయాణికులు నేరుగా వందే భారత్ రైలు ద్వారా తక్కువ సమయంలో గమ్య స్థానం చేరే అవకాశం ఉంది.తెలంగాణలో కొత్త రైల్వే సేవలను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది. హైదరాబాద్ - జోధ్‌పూర్ మధ్య కొత్తగా రోజు వారీ రైలు సౌకర్యాన్ని జులై 19 వ తేదీన ప్రారంభించారు. ఈ రైలు సేవ కల్పించాలని చాలా కాలం నుంచి హైదరాబాద్‌లోని రాజస్థానీ కమ్యూనిటీ కోరుతోంది. దీంతో పాటు, ఘట్ కేసర్- యాదాద్రిగుట్ట ఎం.ఎం.టి.ఎస్. విస్తరణకు అడుగులు పడుతున్నాయి. 2016లో మంజూరయిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం వంద కోట్లు కేటాయించారు. ఇక కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనల విషయానికి వస్తే ఔటర్ రింగ్ రోడ్ రైల్ ముఖ్యమైన ప్రాజెక్టుగా చెప్పవచ్చు. తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా 392 కిలోమీటర్ల ప్రతిపాదించిన ఈ రైల్వే ప్రాజెక్టుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే కూడా మంజూరయింది. రూ. 12,408 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం విశేషం. ఇక హైదరాబాద్ - అమరావతి కొత్త రైలు మార్గంకు సంబంధించి భూసేకరణ పనులు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి గుంటూరు జిల్లాలోని నంబూరు వరకు ఈ మార్గాన్ని నిర్మిస్తారు. రూ. 2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. భూసేకరణ పనుల్లో కొంత జాప్యం ఉందన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భూమిని రైల్వే శాఖకు అప్పజెప్పగానే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని రైల్వే శాఖ చెబుతోంది.

# మానవ అక్రమ రవాణా సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించండి

**ఆపరేషన్ ముస్కాన్ సిఐ శంకర్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మానవ అక్రమ రవాణా సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని ఆపరేషన్ ముస్కాన్ సిఐ శంకర్ అన్నారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలో ఆపరేషన్ ముస్కాన్ మరియు కల్వకుర్తి నియోజకవర్గ సి టీం సభ్యులు అందరం కలిసి కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ సమీపం లో సూర్య లత, సూర్య జ్యోతి కాటన్ మిల్స్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కంపెనీ లో పనిచేసే కార్మికులు మరియు కంపెనీ యాజమాన్యంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమంలో కొన్ని విషయాలను గురించి వాళ్లకు తెలియపరచడం అయినది. కంపెనీలలో మహిళల వేధింపులు గుర్తు తెలియని వ్యక్తులు మొబైల్ ద్వారా వేధింపులు.సైబర్ నేరాల గురించి మరియు మహిళలకు సంబంధించి నేరాల గురించి.సోషల్ మీడియాతో మరియు సోషల్ మీడియా వాడే సమయంలో గుర్తు తెలియని లింక్స్ వస్తే వాటిని తొందరపడి ఓపెన్ చేయరాదని మరియు అటువంటి లింక్స్ తో జాగ్రత్తగా ఉండాలని మరియు ఏదైనా అత్యవసరం అత్యవసర సమయంలో డైల్ 100 ఫోను చేసి సమాచారం ఇవ్వగలరని మరియు మా యొక్క ఫోన్ నెంబర్లు ఇచ్చి ఏదైనా సమాచారం ఉన్నట్లయితే వాట్సాప్ ద్వారా తెలుపగలరని ఈ యొక్క అవగాహన సదస్సులో తెలియపరచడం అయినది. నాగర్ కర్నూల్ జిల్లా ఆపరేషన్ ముస్కాన్ టీబ్ లీడర్ సిఐ శంకర్, కృష్ణయ్య ఎస్సై. కల్వకుర్తి సి టీం. జానకి రాములు, ఏ ఎస్సై శ్రీనివాస్ శర్మ, హెడ్ కానిస్టేబుల్, శేఖర్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రమణ శ్రీనివాస్ యాదవ్ కోనేరు ఎన్జీవో. సప్తగిరి లేబర్ ఆఫీసర్ జూనియర్ అసిస్టెంట్ మల్లీశ్వరి చైల్డ్ హెల్ప్ లైన్, విజయ క్రాంతి కానిస్టేబుల్. సూర్య స్పిన్నింగ్ మిల్, పి.ఓ రమణారెడ్డి, రామాంజనేయులు,కార్మికులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం






**200 కోట్ల మంది మహిళలు**

**ప్రయాణం కోసం 6,700 కోట్లు**

**సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆహారంలోమహిళలు ఉచిత ప్రయాణం సందర్భంగా జరుపుకున్న సంబరాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని ఎమ్మెల్యే, కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమ లవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ప్రతి మహిళా నెలకు రూ. 45 వేల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్య సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.ఈ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులకు,సిబ్బందికి యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్,మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హైటెన్షన్ వైర్ల బాధిత రైతులను ఆదుకోవాలి

**సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి.**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రైతుల పొలాల గుండా విద్యుత్ స్తంభాలు,తీగలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం, పలు గ్రామాల మీదుగా బీదర్ - మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. హై టెన్షన్ విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని బుధవారం రైతులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలాల్లో విద్యుత్ టవర్లు, లైన్లు ఏర్పాటు చేస్తున్నందుకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందజేయాలని కోరారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు.కడ్తాల్ గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతుందడంతో బహిరంగ మార్కెట్ ధర గజానికి 20 నుంచి 25 వేలు పలుకుతుందని అన్నారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై టెన్షన్ స్తంభాలు మరియు విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు పరిహారం బహిరంగ మార్కెట్ ధరను అనుసరించి అందించాలని లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కడ్తాల్ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ , గుదే రాములు,గూడూరు పెంటారెడ్డి, కందికంటి శ్రీరాములు, గుదే పర్వత్ కుమార్, గోరేటి శ్రీశైలం,గోరేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం ధ్యేయం

**10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు,రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** మహిళను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల ప్రయాణ చార్జీలను అదా చేసుకున్న సందర్భంగా బుధవారం గోదావరిఖని బస్టాండ్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం మహిళల గౌరవానికి ప్రతీకన్నారు.సమాజంలో సమాన హక్కులకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అనంతరం ఆర్టీసీ లో అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులను ప్రత్యేకంగా సన్మానించారు.మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం కొనసాగింపు కోసం అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సిపిఐ నేతలు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** జిల్లాలో ప్రజా పోరాటాలతోని ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఆత్మకూరు సిపిఐ జిల్లా మహాసభలకు వెళ్లే వాహనాలను భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ ఎర్రజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దున్నేవాడికి భూమికోసం పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాల కోసం రైతులకు రుణమాఫీ కోసం,కూలీలకు గిట్టుబాటు ధర కోసం, రైతుకు గిట్టుబాటు రేటు కోసం సిపిఐ పోరాడుతూ వస్తోందన్నారు. వందేళ్ళ సిపిఐ పోరాటంలో ఎన్నో విజయాలను సాధించిందన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసి తాగు సాగునీరు సంక్షేమ పథకాల కోసం పోరాడాలు ఉన్నారు. అందుకు సిపిఐ లో చేరాలన్నారు. అనంతరం వాహనాలలో ఆత్మకూర్ బయలుదేరి వెళ్లారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, పానగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, పెంటయ్య, పెద్ద హనుమంతు, జ్యోతి తదితరులుర పాల్గొన్నారు.

## వాటర్ ఫాల్స్ అభివృద్ధికి ఆరు కోట్లు మంజూరు

**ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు.**

**కందుల అశోక్ యూత్ కాంగ్రెస్ యువకులు సభ్బితం.**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి సబితం వాటర్ ఫాల్స్ ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దాని ప్రస్తావన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఆధునికరణలోకి తెస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని సబితం గ్రామ యువకులు కందుల అశోక్ అన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సబితం వాటర్ ఫాల్స్ ని సందర్శించి దీని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి దీన్ని నియోజకవర్గంలోని అత్యద్భుతమైన వాటర్ ఫాల్స్ గా అభివృద్ధి చేస్తానని చెప్పిన మాట తప్పకుండా అభివృద్ధికి 6 కోట్లు నిధులు మంజూరు చేయించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి రాష్ట్రస్థాయిలో ఒక మంచి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తానని హామీ ఇచ్చినందుకు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు, ఒక పత్రిక ప్రకటనలో అశోక్ హర్షం వ్యక్తం చేశారు.

## దక్షిణ భారతదేశంపై తమ ఆధిపత్యాన్ని చెలాయించడం కోసమే హిందీ భాష..

**ఉత్తరాదిలో నివసించే ఎవరైనా తెలుగులో మాట్లాడతారా?**

**వెన్నెముక లేనివారు మన గొంతులను వినిపిస్తే, దక్షిణాది గొంతు ఎప్పటికీ వినిపించదు**

**పవన్‌కి గట్టి కౌంటర్ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**

**హైదరాబాద్ :** ప్రస్తుతం దేశవ్యాప్తంగా హిందీ భాష వివాదం నడుస్తుంటే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హిందీకి మద్దతుగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు హిందీ భాషను బలవంతంగా రుద్దుతున్నారంటూ వ్యాఖ్యలు చేసిన పవన్ ఇప్పుడు హిందీని అందరం నేర్చుకోవాలని ఢిల్లీ పెద్దల ముందు గులాంగా మారాడు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హిందీ భాష గురించి మాట్లాడుతూ.. హిందీ ఇంపోజిషన్‌ను వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ఉర్దూ మిక్స్ తెలుగు ఉండే తెలంగాణ లీడర్లు సైతం హిందీని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడం లేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్ ఇచ్చాడు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పవన్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కొంతమందికి ఎప్పుడు అర్థమవుతుంది?! హిందీని రుద్దడం కేవలం భాష గురించే కాదని. ఇది ఉత్తర (ఆర్యులు) భారతదేశంకి చెందిన వారు దక్షిణ (ద్రావిడ) భారతదేశంపై తమ ఆధిపత్యాన్ని చెలాయించడమే. వారు తాము ఉన్నతమైనవారమని, మనం తక్కువవారమని చూపించడానికి ప్రయత్నిస్తున్నారు. నాకు హిందీ/ఉర్దూ (రెండు ఒకటే) చాలా బాగా వచ్చు, మరి ఉత్తరాదిలో నివసించే ఎవరైనా తెలుగులో మాట్లాడతారా? వెన్నెముక లేనివారు మన గొంతులను వినిపిస్తే, దక్షిణాది గొంతు ఎప్పటికీ వినిపించదంటూ పవన్‌కి గట్టి కౌంటర్ ఇచ్చాడు.

## కోట రాజబాబును సన్మానించిన మంథని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు

**మంథని :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కోట రాజబాబు కు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా నాయకుడు గోటికార్ కిషన్ జీ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారంమహాదేవపూర్ లోని ఆయన నివాసంలో మంథని కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు గోటికార్ కిషన్ జీ,స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వంగల తిరుమలేష్, నాయకుడు భీముని లింగయ్య లుమర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అంధించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ జీ మాట్లాడుతూ ఒక బీసీ నాయకుడు ప్రజల ఆదరణ పొంది మహాదేవపూర్ సర్పంచ్ గా, కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రజలకు సేవలు అందించిన గొప్ప నాయకుడు కోట రాజబాబు అన్నారు. మహదేవ్పూర్ మండల కేంద్రం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న రాజబాబు సేవలను గుర్తించిన మంత్రి శ్రీధర్ బాబు ఆయనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. రాబోయే కాలంలో రాజబాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. రాజబాబుకు ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.**



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలనుపరిష్కరించాలని ,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్,వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ రామగుండం నియోజకవర్గంలో విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన డిమాండ్స్ తో మాట్లాడుతూ....విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, వెంటనే విడుదల చేయాలని గురుకులాలకు స్వంత భవనాలు మెస్ కాస్మోటిక్ ఛార్జీలనుపెంచాలని.విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదలచెయ్యాలని.ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.నూతన జాతీయ విద్య విధానం( ఎన్ ఈ పి 2020) తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని. ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు. పెండింగులో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు సహకరించి, విజయవంతం చేసిన విద్యాసంస్థలకు, ఉపాధ్యాయ సంఘాలకు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోడిసెల ప్రణీత్ అభినయ్, రాకేష్ ప్రకాష్, తరుణ్ యూసఫ్ అభిలాష్ కొంటూ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక అండగా ప్రభుత్వం

**రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం.**

**రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం.**

**విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం.**

**అందోల్ లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు.**







**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )'** స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు . డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు ?53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: ?10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: ?51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: ?64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ పాండు ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మిపథకం చారిత్రాత్మక నిర్ణయం





**మహిళలకు కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వం ధ్యేయం.**

**10 ఏడ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు,రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు.**

**ఎమ్మెల్లే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్.**

**అగ్నిధారన్యూస్,(రామగుండం):** మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణులు చేసి రు. 6680 కోట్ల ప్రయాణ చార్జీలను అదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళా మండలి అందరికీ రామగుండం నియోజకవర్గ మహిళలందరికీ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని బస్టాండ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం మహిళల గౌరవానికి, సమాజంలో సమాన హక్కులకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఐటి శాఖ మంత్రి, దుద్దిల్ల శ్రీధర్ బాబు గార్ల సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో పెట్టి చూపిస్తాం అని అన్నారు.ఈ చారిత్రాత్మక పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భాద్యతలను తగ్గించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛకు బలమైన దిశను అందించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాకుండా మహిళల జీవితంలో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా మారిందని కొనియాడారు. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల రవాణా అవసరాల్ని అందరికీ సమానంగా అందిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే సంకల్పానికి ఆర్టీసీ నిలబడి ఉందన్నారు.మహా లక్ష్మి పథకం అమలులో 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా, ఈ సందర్భంగా ఆర్టీసీ లో అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం కొనసాగింపు కోసం అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని డిపో మేనేజర్ ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## రాజకీయ జోక్యం లేకుండా ఎంపిక జరగాలి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని పెద్దపల్లి** జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇటీవల పత్రిక ప్రకటన ద్వారా తెలపడం జరిగిందని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ, మానిటరింగ్ కమిటీ ఎస్సి ఎస్టీ పిసిఆర్/పిఓఎ యాక్ట్ 1989 పెద్దపల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందినవారు సభ్యత్వం కొరకు, క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న పెద్దపల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తుచేసుకోవాలని అధికారుల కోరడం జరిగిందని ఆసక్తిగల ఎస్సీ ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవాకార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో దరఖాస్తులు చేసుకున్నారని, ఐయితే వీటికి రాజకీయ రంగుపూయకుండా, ప్రముఖ జిల్లా ప్రజప్రతినిదులు వారి అనుచరులకె ఇట్టి పదవులను కట్ట బెట్టెందుకే శత విధాలుగా ప్రయిత్నాలు కొనసాగుతున్నాయనే అరోపణలు ఉన్నాయని, జిల్లా కలెక్టర్ రాజకీయ జోక్యం లేకుండా జరగాలని అన్నారు. జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఎంపిక రాజకీయ జోక్యం ఉంటే ఈ కమిటీ పూర్తిగా ఎస్సి ఎస్టీ లకు న్యాయం జరగక పోగా అన్యాయం జరుగుతుందని కమిటీ పారదర్శకంగా నియమించాలని దినేష్ అన్నారు.

## పదవి ఉన్నా, లేకున్నా గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం..!!

**తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో మంచినీటి అవస్థలు ఎక్కువగా ఉండడంతో, గ్రామానికి బోర్ కావాలని తెలంగాణా ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని ముస్త్యాల గ్రామ తాజా, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అడిగిన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు ఆర్ జీ 1 సింగరేని జి ఎంకి కి ఆదేశాలు జారీ చేయడంతో జి ఎం వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు తెలిపారు. ముస్త్యాల గ్రామం లో మాల వాడలో బోర్ వేయించడం జరిగిందని . గ్రామ పరిస్థితి చూసి అడిగిన వెంటనే బోరు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ఆర్ జీ 1 జి ఎం లలిత్ కుమార్ కి సివిల్ డిపార్ట్ మెంట్. వరప్రసాద్ కి వసంత్ కుమార్ రవి గార్లకు గ్రామ ప్రజల తరఫున తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు సుందిళ్ల కృష్ణ, గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ రక్షిత్, మొగిలి, గ్రామస్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులు




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పర్యాటక కేంద్రమైన రాముని గుండాల ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. పిచ్చి చెట్లు ,పొదలను తొలగించారు. పర్యాటక కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటకులను కోరారు. అంతకుముందు ఎయిట్ ఇంక్లైన్ కాలనీ లో రహదారి వెంబడి పిచ్చి చెట్లు, పొదలు తొలగించారు. జనగామ లో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, హోమ్ కంపోస్టింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్వేత, ఆర్ పిలు ,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## క్రీడలో ప్రతిభ కనబరచాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**4,30,800 రూపాయల విలువగల ఆర్చరీ కాంపౌండ్ బో పంపిణీ.**

**ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్.**



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జూలై-23:** జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ కు 4,30,800 రూపాయల విలువ గల అంతర్జాతీయ స్టాండర్డ్ తో కూడిన కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన దానిపర్తి యశ్వంత్ ఆర్చరీలో పోటీలలో పాల్గొనేందుకు తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 30 వేల 800 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థి భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారుడుగా ఎదగాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించాలని తద్వారా పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** దిబుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు.వనపర్తి పట్టణ ఓ బి సి అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ కాలుకి ప్రమాదవశాత్తు గాయమైంది.ఈ నేపద్యంలో వనపర్తి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ మాజీ ఎంపీటీసీ వెంకటయ్య కాలికి గాయమైన సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం వనపర్తి పట్టణంలోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటయ్యను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.గత వారం రోజుల క్రితం వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన రోజమ్మ మృతి చెందింది,బుధవారం నిర్వహించిన దశదినకర్మకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై రోజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పెద్దమందడి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సూర లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారుడు వెంకటస్వామితో ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పెద్దమందడి ఎంపిటిసి సభ్యురాలు చెన్నమ్మ, భర్త పుల్లన్న ఇటీవల అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని బుధవారం పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి తండ్రి ఇటీవల మృతి చెందడంతో బుధవారం ఆయన పెద్దమందడి మండల కేంద్రంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన



తండ్రిమృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజుల్లో అస్వస్థతకు గురై ఉన్నాడని కోలుకోకపోవడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు..అనంతరం పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి ఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు బిగత పది రోజుల క్రితం కుడికాలకు గాయమై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న టిఎంఆర్ టీం సభ్యుడు మణిగిల్ల శివ యాదవ్ ను బుధవారం ఎమ్మెల్యే పరమశించారు. వెంటనే మెరుగైన వైద్యం చేయించుకోవాలని ఎందుకు కావాల్సిన ఏర్పాట్లు తను చేస్తానని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఘన్పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి చరణ్ రెడ్డి, శ్రీరంగాపురం మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, పేపర్ల రాంరెడ్డి, పెబ్బేరు మండల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మెడికల్ కార్డు పు:నరుద్ధరణ చివరి అవకాశం

### అర్జీ 1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి



**అగ్నిధారన్యూస్,(రామగుండం):**సింగరేణి రిటైర్డ్ కార్మికులు వారి భార్యలు మెడికల్ కార్డు పు:నరుద్ధరణకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు అర్జీ1 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు అర్జీ 1 ఏరియాలో 494 మంది అందజేయలేదని,పాక్షికంగా లైవ్ సర్టిఫికెట్ సమర్పించిన ఉద్యోగులు 745 మంది ఉన్నారని పేర్కొన్నారు.కార్డు రెన్యువల్ చేయించని పక్షంలో వారికి వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని,తక్షణమే సంబంధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్ లో సమర్పించి కార్డు పునరుద్ధరుద్దరించుకోవాలని సూచించారు.ఇతర వివరాల కోసం అర్జీ 1 ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## కార్పొరేషన్ టిడిపి ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండం కార్పొరేషన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా టిఎన్టియుసి పార్లమెంటు అధ్యక్షులు ముదిగంటి దామోదర్ రెడ్డి అధ్యక్ష కార్యదర్శులుగా పెగడపల్లి రాజనర్సు కొండి శ్రీనివాసులను నియమించారు. నియామకానికి సహకరించిన నిమ్మకాయల ఏడుకొండలు కి ట్రేడ్ యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఎన్ఎంలు తీసుకెళ్లాల్సిన వ్యాక్సినేషన్ బాక్సులు ఆశ కార్యకర్తలతో తెప్పిస్తుండ్రు

### చూసి చూడనట్లువ్యవహరిస్తున్న వైద్యాధికారులు

**అగ్నిధార న్యూస్ :** మహమ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్ఎంలు తీసుకెళ్లాల్సిన వ్యాక్సినేషన్ బాక్సులను ఆశా కార్యకర్తలతో తెప్పించుకుంటున్నా కొందరు ఏఎన్ఎంలు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో చేసే పనితో పాటు అదనపు పని భారంతో ఆందోళన చెందుతున్నారు. ప్రతి బుధ, శనివారాలు గ్రామాలలో చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్ వేయాల్సి ఉంటుంది. వ్యాక్సినేషన్ బాక్స్ తీసుకెళ్లాల్సిన బాధ్యత ఏఎన్ఎంలది కాగా కొందరు ఏఎన్ఎంలు వారు చేసే పనిని ఆశా కార్యకర్తలకు అప్పచెబుతున్నారు. వ్యాక్సినేషన్ బాక్స్ కొన్నిసార్లు ఆశ కార్యకర్తల భర్తలు లేదా వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న ఫార్మసిస్ట్ వాస్తవానికి ఏఎన్ఎంలు వస్తేనే టీకాల బాక్సు ఇవ్వాలి కానీ అవేవీ పట్టించుకోకుండా ఎవరు వస్తే వారికి ఇస్తుండడంతో వారు తీసుకెళ్తున్నారు. ఎంతో



జాగ్రత్తగా తీసుకెళ్లాల్సిన వ్యాక్సినేషన్ బాక్స్ ఎవరు పడితే వారు తీసుకెళ్లడం గమనార్హం ఏమైనా జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఆశా వర్కర్లు సైతం ఏఎన్ఎంల మాట కాదనలేక అ ఇష్టంగానే తీసుకెళ్తున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నత వైద్యాధికారులుచూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

## ఏఐ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** గండీడ్ మండల్ యం.పి.యు.పి.యస్.రుసుంపల్లిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.యం.చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏఐ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టి.రామ్మోహన్ రెడ్డి పరిగి శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని ఏఐ ల్యాబ్ ప్రారంభించి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ పాఠశాలల్లోని అనేకమంది విద్యార్థులకు తెలుగు,ఆంగ్లము, గణితంలలో ఏఐ ద్వారా విద్యార్థి స్థాయికి అనుగుణంగా విద్యాబోధన అందించేందుకు సుగమం అవుతుందని ఏఐ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకి చిన్ననాటి నుండే అధునాతనమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మన ప్రజా ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తూ మారుమూల




ప్రాంతంలోని రుసుంపల్లిలో ఏఐ ల్యాబ్ ప్రారంభించడం జరిగింది ఈకార్యక్రమంలో ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంవో బాలుయాదవ్, ఎంఈఓ ఆర్.జనార్దన్, వెంకటేశ్, ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు,మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** గండీడ్ మండల్ రుసుంపల్లి యుపిఎస్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గండీడ్ మండలం రుసుంపల్లి యుపిఎస్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీ ప్రపంచంతో పోటీ పడాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతైనా అవసరమని ప్రతి విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని కంప్యూటర్ ల్యాబ్ ను ప్రతి విద్యార్థి వినియోగించుకొని పరిజ్ఞానం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంవో బాలు యాదవ్, మండల విద్యాధికారి



జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్, టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందుగుల పేట గ్రామంలో..ఇందిరా మహిళా శక్తి సంబరాలు..




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 23** సంబరాలలో పాల్గొన్న మంత్రి వివేక్ మందమర్రి మండలంలోని అందుగులపేట సాయి మిత్ర గార్డెన్స్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో..ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు,భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి మహిళలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కులు,కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.మహిళల సాధికారత మరియు కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలపై మంత్రి వివరణ ఇచ్చారు. మహిళల జీవితాలలో పాజిటివ్ మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు వారి సామాజిక పాత్రను గుర్తించేందుకు ముఖ్య వేదికగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి ఆర్ డి ఓ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి చక్కటి మార్గం యోగ



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 23** జి.ఎం.దేవేందర్ సంపూర్ణ ఆరోగ్యానికి చక్కటి మార్గం యోగ అని మందమర్రి ఏరియా జి.ఎం దేవేందర్ అన్నారు స్థానిక జీ.ఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యోగాతో ఆరోగ్యంగా ఉండడమే కాకుండా చేసేవృత్తుల్లో నైపుణ్యత పెరుగుతుందన్నారు క్రమశిక్షణ గల జీవితానికి యోగ ఎంతో అవసరమని పేర్కొన్నారు.చక్కటి ఆహార నియమాలతో ప్రతిరోజు యోగా సాధన చేస్తే మనిషి ఆయుర్దాయం పెరుగుతుందని తెలిపారు. గత నెల రోజులుగా జి.ఎం కార్యాలయంలోని అధికారులకు ఉద్యోగులకు నిర్వహిస్తున్న యోగా శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి.ఈ సందర్భంగా జి.ఎం యోగా గురువు ములకాల శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో..ఎస్ ఓ టు జి ఎం,విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్,సీనియర్ పి.ఓ శంకర్,జి.ఎం కార్యాలయం ఫిట్ కార్యదర్శి సి.వి రమణ, ఆఫీసు సూపర్ ఇంటెండెంట్ రాజలింగు,ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీ ఖాయం



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలపై కమలం పతాకం ఎగిరేలా చేస్తున్న సన్నాహకాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఈసారి తప్పకుండా బీజేపీకి అవకాశం ఇవ్వాలని యువత, మహిళలు, రైతులు మనస్ఫూర్తిగా నిర్ణయించుకున్నారని వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ పాలన అవినీతి లేకుండా, సుభిక్షంగా, సురక్షితంగా సాగుతుండటం ప్రజల్లో విశ్వాసం పెంచిందని చెప్పారు.

**కేంద్ర పథకాలు ప్రతి గడపకు**

ప్రధానమంత్రి మోదీ పాలనలో ప్రారంభించిన పథకాలు ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఆవాస్ యోజన వంటివి ప్రజలరాల వరకు చేరాయని పేర్కొన్నారు. గ్రామ, వ్యక్తిగత, దేశ అభివృద్ధి మూడుఅంశాల్లో పురోగతి గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠధామాలు, రైతు వేదికల నిర్మాణం జరిగిందని వ్యక్తిగతంగా మహిళలకు, యువతకు లబ్ధి కలిగించేవి పలు పథకాలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. దేశ స్థాయిలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిర్మూలన, రామమందిర నిర్మాణం, కరోనా టీకాలు, ఆర్మీ అభివృద్ధి, భారత ఆర్థిక వ్యవస్థ మూడవ స్థానంలో నిలవడం వంటి విషయాలు మోదీ పాలన విజయాలుగా పేర్కొన్నారు.

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ సిద్ధం**

ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ సిద్ధంగా ఉందని, కార్యకర్తలుగా మేము మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజలు మూడోసారి బీజేపీకి అధికారం ఇచ్చినట్లుగానే, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు.

# గండీడ్ మండల ఆర్.ఐ కి మెమోరండం ఇచ్చిన టిఎస్ యుటిఎఫ్ నాయకులు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:** ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) మూడు దశల పోరాటంలో భాగంగా ఈ రోజు మహబూబ్నగర్ జిల్లా టీఎస్ యు టి ఎఫ్ గండీడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ ఆర్ ఐ కి మెమోరండం సమర్పించడమైనది. మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్, మరియు ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి గెజిటెడ్ హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ప్రైమరీ హెడ్మాస్టర్ ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చెయ్యాలి జీవో నెంబర్ 25ను సవరించాలి ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక టీచర్ ఉండాలి ఉన్నత పాఠశాల సబ్జెక్టు వర్కులోడుకు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలి సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాల జీతాన్ని వెంటనే చెల్లించాలి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను బేసిక్ పే అమలు చేయాలి మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010



ద్వారా వేతనాలు చెల్లించాలి జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలి గురుకుల పాఠశాలలో టైం టేబుల్ శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలి పైన పేర్కొన్న డిమాండ్లన్నీ కూడా పరిష్కారం చేయాలని అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సీనియర్ నాయకులు లావుడ్యా సేవియా మండల ఉపాధ్యక్షులు అంకిల్ల గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల నెరవేరేది ఇంకెప్పుడు..?

– బిజెపి మంథని మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్



**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న పేదోడి సొంతింటి కల ఎప్పుడు నెరవేరుతుందని బిజెపి మంథని మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు నిర్మిస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన హామీ నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అవస్ యోజన క్రింద సగం నిధులు ఇస్తున్న ప్రజలను మభ్యపెట్టే విధంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటూ గత ప్రభుత్వం మాదిరిగానే రోజుకో మాట చెప్పుతుంది ఆశతో పేద ప్రజలు నాయకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలకు ముందే వెంటనే మంథని మండల పరిధిలోని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లిస్టును వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ డిమాండ్ చేశారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో.. ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 23** మందమర్రి ఏరియాలోని,ఇల్లందు క్లబ్ లో..ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాలు,శాకాంబరి ఉత్సవాలు,గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్ ఆధ్వర్యంలో..అధికారుల సతీమణులు మహిళలు మరియు యువతులతో గోరింటాకు పెట్టడం జరిగింది.అదేవిధంగా అమ్మవారికి లేడీస్ క్లబ్ మెంబర్స్ బోనాలను సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా..సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ...ప్రతి ఏడాది ఆషాడ మాసంలో వర్షాలు పడడం వలన వాతావరణం చల్లబడి ఒంట్లో వేడి అలాగే ఉంటుందని బయటి వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉన్నందున రోగ నిరోధక శక్తిని పెంచి రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో.. మహిళలందరూ గోరింటాకు పెట్టుకుని వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ స్వరూప రాణి,సెక్రెటరీ మనీ,ట్రెజరర్ కవిత,జాయింట్ ట్రెజరర్, సుజాత,కమిటీ మెంబర్స్ సుల్తానా, శ్రీలత,రాధిక,మరియు క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## పాఠశాలలో గ్రంథాలయంను ప్రారంభించిన కలెక్టర్



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల సందర్శనలో భాగంగా, బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, భవిత కేంద్రం, ఉన్నత పాఠశాలలను సందర్శించి, ఆవరణలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్యానల్ ద్వారా ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు... పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి,, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాల పాఠశాల గ్రంథాలయములను ప్రారంభించారు. గణిత ప్రయోగశాలలోని వివిధ పరికరాల పనితీరును, వాటి ప్రాముఖ్యతను.. గణిత ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొని ప్రశంసించారు. గ్రంథాలయమును సందర్శించి ,వివిధ రకాల పుస్తకాలను గమనించి, గ్రంథాలయ ఆధునికీకరణ కోసం లేటెస్ట్ బుక్స్ పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు ఇల్లందుల విజయ్ కుమార్ , గణిత ఉపాధ్యాయులు మల్లేశ్వర్ రావు, తెలుగు ఉపాధ్యాయులు, భరత్ కుమార్, రమేష్, రాజేశ్వర్ రావు, సతీష్, శంకర్, రజనివందన, రజిత కుమారి, నంబయ్య ఖలీక్, రేణుక, ప్రవంతి, ఈశ్వరయ్య,లు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకం పై అవగాహన కార్యక్రమం

– జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్




**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సురాయపల్లి గ్రామంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన ఇఫ్కో డిస్టిక్ మేనేజర్ బాలాజీ తో కలిసి డివిజన్ డీలర్లకి, వ్యవసాయ శాఖ విస్తరణ, వ్యవసాయ అధికారులకు, నానో యూరియాని రైతులకి చేరవలసిన ప్రణాళిక గురించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ...నానో యూరియా అనేది పంట మొదటి దశలో కాకుండా 30 రోజుల తర్వాత పై పాటు గా యూరియా బస్తాల కంటే నానో యూరియా రూపంలో వాడడం వల్ల అధిక లాభదాయకమని , ఆకుల ద్వారా నీటి తుంపర్ల ద్వారా యూరియా మొక్కకి సమగ్ర పోషకాలని మొక్క అందించే అవకాశం ఉందని తద్వారా పంట దిగుబడిని కూడా పెంచుకోవచ్చని అవగాహన కల్పించారు.పై పాటుగా వేసే యూరియా బస్తా బదులు రెండు నానో యూరియా బాటిల్లని స్ప్రే చేసుకోవడంలో అధిక మేలు జరుగుతుందని దీనితో ఖర్చును కూడా తగ్గించుకున్న వాళ్ళమవుతామని అన్నారు. నానో యూరియాని పురుగుమందులో కలిపి కూడా పిచికారీ చేసుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట సేల్స్ మేనేజర్ చంద్రబాబు నాయుడు ఏడిఏ అంజని మిశ్రా వ్యవసాయ శాఖ మండల అధికారులు డీలర్లు పాల్గొన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబల ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ కి చెందిన వరికుప్పల సాయిలు తండ్రి చంద్రయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా సిమెంట్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు మల్లేష్, మల్లారెడ్డి, లింగయ్య మల్లేష్, భిక్షమాచారి కరుణాకర్ రెడ్డి, లక్ష్మమ్మ నరసింహ భాష, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** పి డి ఎస్ యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కాలేజ్ లు బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని, గురుకుల సమస్యలు పరిష్కరించాలని ఇంకా ఇతర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షుడు రామార్జున్, పి డి ఎస్ యు జిల్లా నాయకులు వినోద్, కార్తీక్, అనిల్, రామ్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు జమాలుద్దీన్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పవన్ వాల్మీకి జన్మదిన సందర్భంగా హైదరాబాదులో ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పవన్ వాల్మీకి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, బొల్లి బాల్ రాం నవీన్ గౌడ్,భరత్ వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్దిదారులకు బిల్లులు విడుదల



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి. మండలం దేవుని పడకల్ గ్రామానికి చెందిన రాజమోని సుధాకర్ తండ్రి వెంకటేష్ కి 1లక్ష రూపాయలు, పద్మ అమృత 1లక్ష రూపాయలు, ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు మంజూరు కావడం జరిగిందని మాజీ సర్పంచ్ శ్రీశైలం అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో బాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో బిల్లులు మంజూరు కావడం జరిగింది అని ఈ సందర్భంగా దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడామోని శ్రీశైలం కి ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గురువారం 24 జూలై 2025
అగ్నిధార

# వారంలో పూర్తి.. ఉస్తాద్ భగత్ సింగ్‌పై పవన్ కల్యాణ్ కామెంట్స్ వైరల్




పవన్ కల్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్ అంటే బాక్సాఫీస్ వద్ద అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో తెలిసిందే. గబ్బర్ సింగ్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ కాంబోలో వస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. కాగా హరిహరవీరమల్లు జులై 24న విడుదల కానున్న నేపథ్యంలో ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు పవన్ కల్యాణ్. తాను నటిస్తోన్న మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ గురించి పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ మీడియాతో చిట్‌చాట్‌లో ఆసక్తికర విషయం చెప్పి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ఫ్యాన్స్, ఫాలోవర్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ గురించి లీక్ ఇచ్చేసి క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ కొనసాగుతుందని.. తన పార్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ ఐదారు రోజుల్లో పూర్తవుతుందని చెప్పాడు పవన్ కల్యాణ్. అంటే పవన్ కల్యాణ్ మరోవైపు ఉస్తాద్ భగత్‌సింగ్‌ను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడని అర్థమవుతుంది. తాజా కామెంట్స్‌తో పవన్ కల్యాణ్ తన సినిమాల కమిట్‌మెంట్స్‌ను పూర్తి చేసి.. రాజకీయాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టబోతున్నాడంటూ ఇండస్ట్రీలో తెగ చర్చించుకుంటున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా శ్లోక పాత్రలో కనిపించనుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తోన్నఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇంకేంటి మరి రానున్న రోజుల్లో ఉస్తాద్ భగత్ సింగ్‌కు సంబంధించి బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయన్నమాట.

# ‘ఆ జాబ్ వెట్టి చాకిరితో సమానం.. అప్పటికే భాయ్‌ఫ్రెండ్‌తో డేటింగ్’



యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి తెలుగు స్టార్‌గా ఎదిగిన నటి అనసూయ. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప చిత్రంలో దాక్షాయణి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియా ఫుల్ యాక్టివ్‌గా ఉంటోన్న అనసూయ.. తాజాగా తన ఫ్యాన్స్‌తో మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా తన కెరీర్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఓ వీఎఫ్ఎక్స్ కంపెనీలో పనిచేశానని అనసూయ తెలిపింది. అక్కడంతా వెట్టిచాకిరి చేయాల్సిందేనని.. ఎనిమిది గంటల పాటు వర్క్ చేయాలనే రూమ్ ఏమి ఉండదని చెప్పింది. ఒక ప్రాజెక్ట్ తీసుకుంటే ఇచ్చిన టైమ్‌లోనే ఫినిష్ చేయాలని అనసూయ వివరించింది. టైమ్‌లోనే తనను సుకుమార్, మెహర్ రమేశ్, త్రివిక్రమ్ లాంటి వాళ్లు తనను చూశారని వెల్లడించింది. ఎన్టీఆర్ నటించిన కంత్రి సినిమాకు మా టీమ్ వర్క్ చేసిందని.. అప్పుడు నేను కౌన్సిలర్‌గా, హెచ్‌ఆర్ ఉన్నానని అనసూయ వివరించింది. హాలీవుడ్‌తో పాటు తెలుగులో పలు సినిమాలకు వీఎఫ్ఎక్స్ చేశామని తెలిపింది. వీఎఫ్ఎక్స్‌లో కంపెనీలో పని చేసే సమయంలో తాను డేటింగ్‌లో ఉన్నానని అనసూయ రివీల్ చేసింది. నా లైఫ్‌లో ఒక్కరే బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడని.. అతన్నే పెళ్లి చేసుకున్నాని వెల్లడించింది. అంతేకాకుండా తనకు పవిత్ర ?అనే పేరు మా అమ్మ పెట్టాలని అనుకుందని తెలిపింది. కానీ నాన్న వాళ్ల అమ్మగారి పేరు పెడదామని అనసూయ పెట్టేశారు. మా ముగ్గురికి అనసూయ, అంబిక, సాయి వైష్ణవి అని పెట్టారని గుర్తు చేసుకుంది.

# సినీ నటుడు రానాకు ఈడీ మళ్లీ సమన్లు



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో రానాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న విచారణకు హాజరు కావాలని మసన్లలో పేర్కొంది. వాస్తవానికి నేడు(జులై 23) రానా ఈడీ విచారణకు హాజరు కావాల్సింది. కానీ ఆయన గడువు పొడిగించాలని ఈడీకి విజ్ఞప్తి చేశాడు. దీంతో తాజాగా మరో తేదిని ఖరారు చేస్తూ సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న కచ్చితంగా హాజరు కావాలంటూ సమన్లలో పేర్కొంది. సైబరాబాద్, సూర్యాపేట, పంజగుట్ట, మియాపూర్, విశాఖపట్నంలో లోన్ యాప్‌లపై నమోదైన వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) రిజిస్టర్ చేసిన విషయం తెలిసిందే. లోన్ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మొత్తం 29 మందిని ఈసీఐఆర్‌లో చేర్చింది.




# రొమాంటిక్‌గా తేజ సజ్జా, రితికా నాయక్.. మిరాయి ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# మాస్ సినిమాతో సూర్య..



‘కంగువ’తో ఓ రేంజులో దెబ్బతిన్న సూర్య.. ‘రెట్రో’తో కొంతమేర పర్వాలేదనిపించుకున్నాడు. ఎందుకంటే తమిళంలో మోస్తరుగా ఆడిన ఈ చిత్రం.. తెలుగులో మాత్రం ఘోరమైన ఫ్లాప్ అయింది. ఈ క్రమంలోనే ఇప్పుడు ‘కరుప్పు’ మూవీతో వస్తున్నాడు. బుధవారం సూర్య పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ చేశారు. ‘కరుప్పు’ అంటే తమిళంలో నలుపు అని అర్థం. మరి దర్శకనిర్మాతలు ఏం ఆలోచించారో ఏమోగానీ అదే టైటిల్‌ని యధాతథంగా ఉంచేశారు. టీజర్ చూస్తుంటే కూడా తమిళ ఫ్లేవర్ ఎక్కువగానే కనిపిస్తుంది. కాకపోతే మాస్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా చేస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకుడు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com